

నిత్యం ఆధ్యాత్మిక శోభ
● గంటకోసారి మైకుల్లో భగవద్గీత
● భక్తిభావంతో తన్మయత్వం పొందుతున్న మద్దుట్ల గ్రామస్థులు 6
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి 6

వరుణుడు కరుణించేనా..?

● జూన్‌లో 23శాతం లోటు వర్షపాతం
● చెరువులు, ప్రాజెక్టుల్లోకి చేరని వరదనీరు
● జూలై, ఆగస్టుపైనే రైతుల ఆశలు



వర్షాలు లేక జిల్లాలో మొలకెత్తని పత్తి విత్తనాలు

జగిత్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదైంది. మేలో భారీ వర్షాలు కురవడంతో రైతులు ఏరువాకకు ముందే పంటల సాగు ప్రారంభించారు. కానీ జూన్‌లో చినుకు జాడ లేక అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూశారు. ప్రతి రోజూ మబ్బులు పట్టినా వర్షం కురవలేదు. దీంతో కొన్నిచోట్ల విత్తనాలు మొలవక కొందరు రైతులు రెండోసారి వేశారు. కాగా జూలై, ఆగస్టు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తేనే పాడి పంటలు బాగుంటాయని రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 2024 వానాకాలం సీజన్‌లో 4,13,974 ఎకరాల్లో, 2024-25 యాసంగి సీజన్‌లో 3,87,778 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం 2025 వానాకాలం సీజన్‌లో 4,15,169 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనా వేశారు.

● 11 మండలాల్లో లోటు..

జిల్లా వ్యాప్తంగా జూన్‌లో 11 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో 23 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో నగటున సాధారణ వర్షపాతం 153.4 మి.మీ. కురవాల్సి ఉండగా 121.1 మి.మీ. మాత్రమే కురిసింది. మండలాల వారీగా పరిశీలిస్తే బీర్‌పూర్, ధర్మపురి, బుగ్గారం, మేడిపల్లి, మెట్‌పల్లి, కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి, గొల్లపల్లి, వెల్గటూరు, ఎండపల్లి మండలాల్లో లోటు వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. దీం తో ఈప్రాంతాల్లో పంటలు సాగుచేసిన రైతులు విలవిలలాడు తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 40 శాతానికి పైగా సాగు మొదలైంది. ఇందులో అధికంగా వరి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వానలు కురవాలని వరుణ దేవుడికి రైతులు పూజలు చేస్తున్నారు. మొదట్లో వర్షాలు బాగా కురవడంతో సాగు బాగా జరి గిందని, ప్రస్తుతం వర్షాలు కురిస్తే ఇంకా పెరిగే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ పేర్కొన్నారు.

● జిల్లాలో తక్కువగానే వర్షం...

జిల్లాలో జూన్‌లో 5న 1.8 మి.మీ., 9వ తేదీన సగటున 30.5 మి.మీ., 10వ తేదీన 3.1 మి.మీ., 11వ తేదీన 8 మి.మీ., 12వ తేదీన 12.8 మి.మీ., 13వ తేదీన 11.7 మి.మీ.,

- మిగతా 8లో

మండలాల వారీగా వర్షపాతం (మిల్లీ మీటర్లలో)

మండలం	కురిసింది	కురవాల్సింది	స్థితి
ఇబ్రహీంపట్నం	132.8	159.6	సాధారణం
మల్లాపూర్	133.2	138.3	సాధారణం
రాయికల్	142.2	149	సాధారణం
బీర్‌పూర్	98.6	183.1	లోటు
సారంగపూర్	150.1	153.7	సాధారణం
ధర్మపురి	108.3	146.4	లోటు
బుగ్గారం	89.3	149.4	లోటు
మేడిపల్లి	111.4	138.7	లోటు
కోరుట్ల	155.5	146.1	సాధారణం
మెట్‌పల్లి	119.7	166.7	లోటు
కథలాపూర్	161.1	165.2	సాధారణం
కొడిమ్యాల	105.5	131.8	లోటు
మల్యాల	106	144.7	లోటు
పెగడపల్లి	78.9	149.8	లోటు
గొల్లపల్లి	95.2	157.8	లోటు
వెల్గటూరు	91	153.3	లోటు
ఎండపల్లి	96.2	152.3	లోటు
బీమారం	155	137.6	సాధారణం
జగిత్యాల రూరల్	165.6	170.3	సాధారణం
జగిత్యాల	127.2	172.6	లోటు
జిల్లా సగటు	**121.1**	**153.4**	**లోటు**

కాసం షాపింగ్‌మాల్ ప్రారంభం

● ముఖ్య అతిథిగా హాజరైన జబర్దస్త్ ఫేమ్ అనసూయ



కాసం షాపింగ్‌మాల్‌ను ప్రారంభిస్తున్న జబర్దస్త్ ఫేమ్ అనసూయ

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): జగిత్యాలలో కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ 18వ స్టోర్‌ను జబర్దస్త్ ఫేమ్, ఫిల్మ్‌యాక్టర్ అనసూయ భరద్వాజ్(రంగమ్మత్త) బుధవారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ఎల్‌జీరాం లాడ్జి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షాపింగ్‌మాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనసూయ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్‌తో, నూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరుగాంచిందని అన్నారు. అనంతరం షాపింగ్‌మాల్ డైరెక్టర్లు కాసం నమ:శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్‌లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో నాలుగు సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ 18వ స్టోర్ జగిత్యాలలో ప్రారంభించామన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లు వినియోగదారులకు తక్కువ ధరకే అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయికృష్ణ, యాంసాని ప్రవీణ్, పుల్లూరి అరుణ్‌కుమార్, వరుణ్, కొత్తమోహన్, కమటాల శ్రీనివాస్, జిల్లా గంగాధర్, జిల్లా ప్రభాకర్, గాజుల రాజేందర్, మునీందర్, శ్రవణ్, అడువాల లక్ష్మణ్ మధు, గిరి, ప్రభాత్ తదితరులున్నారు.

● హాజరైన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

కాసం షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌తో పాటు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్థానిక నాయకులు, పుర ప్రముఖులు హాజరయ్యారు. షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను యాజమాన్యం సత్కరించి కృతజ్ఞతలు తెలిపింది.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

● కలెక్టర్ సత్యప్రసాద్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు త్వరగా లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడిమ్యాల, జూలై2 (ఆంధ్రజ్యోతి) : కొడిమ్యాల పట్టణంలో గురువారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు బుధవారం విద్యుత్‌శాఖ ఏఈ రఘునాథ్ తెలిపారు. కొడిమ్యాల 11 కెవీ, టౌన్ ఫీడర్‌పై చెట్ల కొమ్మలను తొలిగించుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

వెల్గటూర్, జులై 2 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ తల్లి ఇటీవల మృతిచెందగా బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బీసకోని హరీష్, బండెల ఉదయ్, శ్రీకాంత్‌రావు, సందీప్‌రెడ్డి, వెంకటేష్, రాజేశం, వెంకటస్వామి పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

రాయికల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్నపెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పు లక్ష్మణ్ తండ్రి మరణించగా ఆయన పార్థివ దేహానికి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, గుడిపల్లి ఆంజనేయులు, మహేందర్ గౌడ్, మండ రమేష్, రాగుల సత్యం, మల్యాల జలపతి, ఆత్రం మధుకర్, కాశీరాం, పాదం రాజు, మల్యాల మల్లారెడ్డి, శ్రీనివాస్, బండ రమేష్, బోదాసు జలపతి, మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా జక్కుల శ్రీనివాస్

వెల్గటూర్, జులై 2 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండల అభివృద్ధి అధికారిగా జక్కుల శ్రీనివాస్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీ డీవోగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్‌రావు పదవీ విరమణ పొందడంతో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను ఎంపీడీవోగా (ఎఫ్ఏసీ) నియమిస్తూ కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవే పరమావధిగా పని చేస్తానని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను కార్యాలయ సిబ్బంది, అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గోరింటాకు వేడుకలు

కథలాపూర్, జూలై2 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని బొమ్మెన ప్రాథ మిక, ఉన్నత పాఠశాలల్లో బుధవారం విద్యార్థులు గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి రవి, రమేశ్ ఉన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి ● జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వలక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 29, 30, 31, 3, 6, 8వ వార్డుల్లో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. 44, 35 వార్డులలో 35లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీరోడ్డును పరిశీలించారు. అనంతరం 30, 8వవార్డుల్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని ఆలయాలకు, మసీదులకు, చర్చిలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు. పట్టణం పచ్చదనం, పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసర మన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పని చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగిత్యాల పట్టణా భివృద్ధికి 140కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 4,520 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, కాంగ్రెస్ నాయకులు గోలి శ్రీని వాస్, అడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, క్యాదాసు నాగయ్య, దూమాల రాజ్ కుమార్, పంబాల రాము, ఖాజీం అలీ, కుసరి అనిల్, కొలగాని ప్రేమలత, సత్యం, వారనాసి మల్లవ్వ, తిరుమలయ్య, డీఈ వరుణ్, ఏఈ శరణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జగిత్యాలరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో జగిత్యాల రూరల్ మండలానికి సంబంధించిన 99మంది లబ్దిదారులకు రూ.28 లక్షల 14 వేలు, కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన 86మంది లబ్దిదారులకు రూ.86లక్షల9వేలు రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు నక్కల రవీందర్‌రెడ్డి, బాలముకుందం, నారాయణరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం బాగుటుందని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు వంద రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సింగిల్‌యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడితే అనర్థాలు ఎదురవుతాయని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాలలో మురికి కాల్వలో నిలిచి పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్స్‌కావేటర్ సహాయంతో పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలపై తక్షణ స్పందన

కోరుట్ల పట్టణంలోని 19వ వార్డు మాజీ కౌన్సిలర్ నాజియా పర్వీన్-నయిం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు ఫోన్ ద్వారా వార్డులో నెలకొన్న సమస్యలను వివరించగా స్పందించిన కమిషనర్ ఆ ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. వార్డులో నిలువ ఉన్న నీటిని తొలగించి మురికి కాల్వను శుభ్రం చేయించారు. రోడ్లపై గుంతలను పూడ్చి వేయించారు. దీంతో వార్డు మాజీ కౌన్సిలర్‌తో పాటు కాలనీ వాసులు కమీషనర్ రవీందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజేందర్ పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా సంపత్

జగిత్యాల అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బొల్లంపల్లి సంపత్ కుమార్‌ను నియమిస్తూ ఆ పార్టీ జోనల్ కోఆర్డీనేటర్ కల్లెపెల్లి రాజేందర్ నియామక పత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా బిరుదు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శిగా చెట్‌పెల్లి శ్రీనివాస్, కోశాధికారిగా కలికలపెల్లి తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొత్తూరి శంకర్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జిగా గడ్డం శ్రీనివాస్, అధ్యక్షులుగా లింగాల గంగారెడ్డి, తదితరులను నియమించారు. జిల్లాలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తారని కల్లెపెల్లి రాజేందర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించాలి

● ఎంపీడీఓ రామకృష్ణ

కోరుట్లరూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబందన ప్రకారం చేపట్టాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. మండలంలోని పైడిమడుగు గ్రామంలో నూతనంగా నిర్మాణం చెపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణంకు ప్రభుత్వం ధపాల వారిగా నిధులు మంజూరి చేస్తుందని తెలిపారు. గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పరిరక్షణకు టీగార్డును ఏర్పాటు చేశారు.

'సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం అండ'

జగిత్యాలఅర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం అండగా ఉందని జిల్లా సీనియర్ సిటీజన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్‌కోసం డేకేర్ సెంటర్‌ను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, సీనియర్ సిటీజన్స్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, పి. హన్మంత్ రెడ్డి, డిండిగాల విఠల్, ఎండి యాకూబ్, బత్తుల శంకర్, నాయిని సంజీవరావు పాల్గొన్నారు.

కోఆర్డినేటర్‌కు సన్మానం

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 02(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తూ పెద్దపల్లికి బదిలీపై వెళ్తున్న జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ నమిలికొండ అనుపమను పీఆర్టీయు టీఎస్ జిల్లా శాఖ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

'మొక్కల సంరక్షణ అందరి బాధ్యత'



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

భీమారం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ మండల అధ్యక్షుడు నాగం శివ కుమార్ అన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని మన్నెగూడెం, రాగోజీపేట గ్రామాల్లో బుధవారం గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్‌పెల్లి రాజేష్, భైర శ్రీనివాస్, బద్దం జలపతి రెడ్డి, మల్లేశం, వేణు, వెంకటేష్, మహేష్, సాయి, నవీన్, అక్షయ్, లక్ష్మీనారాయణ, అంజన్న, వడ్లకొండ రాము, బొర్రగల్ల సంతోష్, బొడ్డు బక్కన్న, తిప్పిరెడ్డి రాజరెడ్డి, కట్కం శ్రీనివాస్, కట్కం సాగర్, పెద్ది మధు, గంగాధర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

●కోరుట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కోరుట్ల పద్మశాలి యువజన సంఘ నాయకులు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు టీ గార్డులను ఏర్పాటు చేశారు. పద్మశాలి సంఘ యువజన సంఘ పట్టణ అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్ అధ్వర్యంలో మున్సిపల్ బీజేపీ మాజీ కౌన్సిలర్ పెండం గణేష్‌లతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘ నాయకులు బండి సురేష్, చింతకింది ప్రేమ్, రాడం మహేందర్, రుద్ర విగ్నేష్, రుద్ర సురేష్, గుంటుక ప్రశాంత్, గాజెంది మనీష్, భైరి ఆనంద్, కటకం శివలు పాల్గొన్నారు.

మడేలయ్య బోనాల జాతర



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

కోరుట్ల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో బుధవారం రజకసంఘం ఆధ్వర్యంలో మడేలయ్య బోనాల జాతర నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో మహిళలు డ్రెస్ కోడ్ ద్వారా బోనాలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామం నుంచి మడేలయ్య దేవాయం వరకు ఊరేగింపు నిర్వహించారు. పోతరాజులు నృత్యాలతో స్వాగతం పలికారు. పంటలు బాగా పండి ప్రజల ఆరోగ్యం బాగుండాలని కోరుతూ రజక సంఘం ఆధ్వర్యంలో పోతరాజులు పూజలను చేశారు. మహిళలు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

గంగాధర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. స్థానికుల వివరాల ప్రకారం.. కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎస్21టీ5511) 34మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళుతూ గంగాధర బస్‌స్టాండ్ సమీపంలో విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్థంభం విరిగి, విద్యుత్ తీగలుతెగి బస్సు ముందు పడి పోయాయి. అయితే తీగలు బస్సుపై పడి ఉంటే పెను ప్రమాదం జరిగేదని ప్రయాణికులు తెలిపారు. అప్రమత్తమైన బస్సుడ్రైవర్, స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించి కరెంటుసరఫరాను నిలిపివేయించారు. ప్రమాదంపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్‌లో చోరీలు

కోల్‌సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్‌లోని బీ టైపు క్వార్టర్లలో మంగళవారం అర్ధరాత్రి తరువాత చోరీలు జరిగాయి. తాళం వేసి ఉన్న ఆరు క్వార్టర్లలో చొరబడ్డ దొంగలు సామగ్రిని చిందరవందర చేశారు. నగదు, ఆభరణాలు క్వార్టర్లలో లేవని యజమానులు పేర్కొంటున్నారు. ఈ క్వార్టర్లలో ఇటీవల ఉద్యోగాల్లో చేరిన వారు ఉంటుండంతో సామగ్రి పెద్దగా లేదు. ఎన్‌టీపీసీ పోలీసులు, క్లూస్ టీమ్‌లు పరిశీలించాయి.



డాక్ సేవకులకు అందని వేతనాలు

- పట్టించుకోని అధికారులు
- రోజువారీ ఖర్చులకు ఇబ్బందులు

భగత్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా భారతీయ తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకుల పరిస్థితి తయారైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది సంఖ్యలో స్టాఫ్‌గ్యాప్ పోస్ట్‌మెన్, గ్రామీణ్ డాక్ సేవకులు పనిచేస్తున్నారు. తపాల శాఖలోని పనులన్నీ చక్కబెడుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదు. గ్రామీణ్ డాక్ సేవకులకు సంబంధిం చిన సెలవు, డిప్యూటేషన్, డిశ్చార్జ్, టెర్మినేషన్ ద్వారా ఏర్పడ్డ ఖాళీల్లో పని చేస్తున్న గ్రామీణ్ డాక్ సేవకులకు వేతనాలు చెల్లించాలని జూన్ 13వతేదీన తపాలా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లాలోని తపాల శాఖ కార్యాలయాలకు నెం. పీఎంజి (హెచ్) ఈఎస్‌టీ-3/ జీడీఎస్ మ్యాటర్స్ 2025ను పంపించారు. అయినా వీరికి సంబంధించిన సమస్యలను స్థానికంగా పరిష్కరించడం లేదని గ్రామీణ్ డాక్ సేవకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● రోజు వారీ ఖర్చులు

నిత్యం సబ్ పోస్టాఫీసుల నుంచి ఉత్తరాలను బట్వాడా చేయడానికి ద్విచక్ర వాహనాల్లో వంద రూపాయలకు పైగా పెట్రోల్‌కు ఖర్చు అవుతుందని గ్రామీణ్ డాక్ సేవకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులతో పాటు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు విధులు నిర్వహిస్తున్నామంటున్నారు. జిల్లాస్థాయిలోని అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తమ సమస్యలు తీసుకువెళ్లినా పరిష్కరించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన వేతనాలతోపాటు, సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ్ డాక్ సేవకులు కోరుతున్నారు.

విధుల నిర్వహణకే అప్పులు చేస్తున్నాం

యూర గిరిప్రసాద్, స్టాఫ్ గ్యాప్ పోస్ట్‌మన్, ఆరెపల్లి



రోజు వారీగా విధులు నిర్వర్తించేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. నిత్యం ఉత్తరాలు బట్వాడా చేయడానికి ద్విచక్ర వాహనంలో పెట్రోల్ ఖర్చులకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. తక్కువ జీతాలు ఉన్నా సర్దుకుపోతూ పని చేస్తున్నా సమయానికి వేతనాలు ఇవ్వడం లేదు. కుటుంబ పోషణ భారంగా మారింది. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి.

అధికారులు చర్యలు తీసుకోవాలి

బొల్లం నిఖిల్, స్టాఫ్ గ్యాప్ పోస్ట్‌మన్, మానకొండూరు

గ్రామీణ్ డాక్ సేవకులకు వేతనాలు ఇప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎన్నిసార్లు అధికారులను వేడుకున్నా పట్టించుకోవడం లేదు. తపాల శాఖ జాతీయ సంస్థ అయినందున కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తమ సమస్యకు పరిష్కారం చూపించాలి.



ఇజ్రాయెల్ నుంచి స్వస్థలానికి మృతదేహం

- జూన్ 16న గుండెపోటుతో జగిత్యాల వాసి మృతి



రవీందర్ శవపేటికపై పడి రోదిస్తున్న కుటుంబ సభ్యులు

జగిత్యాల అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇజ్రాయెల్‌లో గుండెపోటుతో మృతిచెందిన రేవెల్ల రవీందర్(57) అనేవ్యక్తి మృతదేహం బుధవారం స్వస్థలమైన జగిత్యాలకు చేరుకుంది. బతుకు దెరువు కోసం ఇజ్రాయెల్ వెళ్లిన రవీందర్ గుండెపోటుతో జూన్16న తన గదిలో మృతి చెందాడు. అప్పుడు ఇజ్రాయెల్‌లో యుద్ధనేపథ్యంలో రవీందర్ మృతదేహాన్ని తీసుకురావడానికి ఇబ్బందులు ఎదురవడంతో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతిలు ఎన్నారై అడ్వైజరీకమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డితో మాట్లాడి జగిత్యాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నారు. రవీందర్ మృతదేహాన్ని ఎయిర్ అంబులెన్స్ ద్వారా జోర్డాన్‌కు తీసుకువచ్చి అక్కడి నుంచి బుధవారం ఉదయం హైదరాబాద్‌కు తరలించారు. దీంతో రవీందర్ బంధువులతోపాటు జగిత్యాల మున్సిపల్ మాజీఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి బుధవారం ఎయిర్‌పోర్టుకు వెళ్లి మృతదేహాన్ని జగిత్యాల పట్టణానికి తీసుకువచ్చారు. రవీందర్ కుటుంబసభ్యులు శవపేటికపై పడి రోదించారు. రవీందర్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో పాటు అడువాల జ్యోతి, లక్ష్మణ్ పాల్గొన్నారు. రవీందర్ కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని మున్సిపల్ మాజీఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి బలవన్మరణం

కోరుట్ల రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోరుట్లమండలంలోని అయిలాపూర్ గ్రామానికిచెందిన మైలారం గోపాల్(52) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు, గ్రామస్థులు తెలిపారు. గోపాల్ మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామపంచాయతీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ విద్యుత్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నాడు. కొద్దికాలం క్రితం గోపాల్‌కు గుండె నొప్పి రాగా స్టంట్ వేశారు. ఆపరేషన్‌కు చేసిన అప్పుతోపాటు ఆరోగ్య సమస్యలతో మనస్థాపం చెందిన గోపాల్ బుధవారం ఉదయం గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలం పనులకు వెళ్లేవారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గోపాల్ కుమారుడు నమన్‌తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైదాబాద్‌లో చోరీ

- రూ.26వేలు, 12తులాల వెండి మాయం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ రామకృష్ణగౌడ్

జమ్మికుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో తాళంవేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం చోరీకి పాల్పడ్డారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ ఉదయం 11 గంటలకు పని నిమిత్తం జమ్మికుంటకు వెళ్లాడు. తన భార్య సుజాత ఉదయం 11.50గంటలకు ఇంటికి తాళం వేసి వన భోజనాలకు వెళ్లింది. సత్యనారాయణ పనులు ముగించుకొని మధ్యాహ్నం 12.30గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. ఇంటి తాళం పగులగొట్టి ఉండగా లోనికి వెళ్లి చూశాడు. ఇంట్లోని సామగ్రి చిందర వందరగా పడేసి ఉంది. అనుమానం వచ్చి బీర్వాను తీసి చూడగా అందులోని రూ.26వేల నగదు, 12తులాల వెండి పట్ట గొలుసులు చోరీకి గురైనట్లు నిర్ధారణకు వచ్చాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని తెలిపాడు. బాధితుడు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణసీఐ ఎస్‌రామకృష్ణగౌడ్ తెలిపారు.

ఫ్యాకల్టీ కోసం డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆందోళన

- ఫైన్‌ఆర్ట్స్ కోర్సు మెటీరియల్, ఫ్యాకల్టీ లేక ఇబ్బందులు
- గంటపాటు రాస్తారోకో
- అధికారుల హామీతో విరమణ



రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

తంగళ్లపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఫైన్‌ఆర్ట్స్ కోర్సుల్లో మెటీరియల్, సరైన ఫ్యాకల్టీ లేదంటూ మండల కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీకళాశాల విద్యార్థులు రోడ్డెక్కారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై విద్యార్థినులు సుమారు గంటపాటు ఆందోళన నిర్వహించారు. సుమారు 200మంది విద్యార్థులు కళాశాల నుంచి అర కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రధాన రహదారికి చేరుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లడుతూ మూడునెలలుగా మెటీరియల్ లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఫ్యాకల్టీ లేక తమ చదువులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా గెస్ట్ ఫ్యాకల్టీలకు వేతనం రాకపోవడంతో వారు సక్రమంగా చదువులు చెప్పడం లేదన్నారు. మెటీరియల్ లేక, సరైన ఫ్యాకల్టీ లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఉపేంద్రచారి సిబ్బందితో చేరుకుని ఆందోళన విరమించాలని కోరగా విద్యార్థినులు ససేమిరా అనడంతో కళాశాల ప్రిన్సిపాల్, తహసీల్దార్‌లకు సమాచారం అందించారు. తహసీల్దార్ జయంత్‌కుమార్, ప్రిన్సిపాల్‌లు విద్యార్థులకు నచ్చచెప్పి రెండురోజుల్లో సమస్య పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు.

భార్య కాపురానికి రావడం లేదని.. యువకుడి ఆత్మహత్యాయత్నం

- చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి

ధర్మపురి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రావడం లేదని ధర్మపురి మండలం తీగలధర్మారం గ్రామంలో అలకుంట రాజశేఖర్ (27) అనే యువకుడి పురుగుల మందుతాగగా బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. రాజశేఖర్‌కు 8సంవత్సరాల క్రితం ధర్మపురికి చెందిన జ్యోతితో వివాహం అయ్యింది. జీవనోపాధి నిమిత్తం రాజశేఖర్ దుబాయ్ వెళ్లగా భార్య జ్యోతి తనపుట్టింటికి వెళ్లింది. రెండునెలల క్రితం రాజశేఖర్‌ను దుబాయ్ నుంచి ఇంటికి రమ్మని భార్య ఫోన్ చేయగా తిరిగి వచ్చాడు. నెలరోజులక్రితం జ్యోతి తనభర్త రాజశేఖర్‌తో గొడవ పెట్టుకుని ఇంటి నుండి వెళ్లి పోయింది. ఈనెల 1న సాయంత్రం భార్యతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం మామిడితోటలో పురుగుల మందుతాగాడు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి రాజశేఖర్ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి ఒక కొడుకు ఉన్నాడు. రాజశేఖర్ తల్లి ఆలకుంట శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

కన్నపేగు కనికరించింది

- ఊయలలో వేసిన బాబును తిరిగి ఇవ్వాలని దంపతుల వేడుకోలు
- అప్పగించిన అధికారులు

కరీంనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కన్నపేగు కనికరించింది. ఊయలలో వదిలి వెళ్లిన తమ కుమారుడిని తిరిగి ఇవ్వాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. బుధవారం బాలల సంక్షేమ సమితి(సీడబ్ల్యూసీ)కి మొరపెట్టుకున్నారు. గతనెల 28న ఆరోగ్యపరిస్థితి బాగలేదని ఓ బాబును తల్లిదండ్రులు కరీంనగర్ జిల్లాకేంద్రంలోని మాతాశిశు సంక్షేమకేంద్రంలోని ఊయలలో వేసి వెళ్లారు. అనంతరం సంబంధిత అధికారులు బాబును శిశుగృహానికి తరలించారు. ఇంతలోనే ఏమైందో గానీ వద్దనుకున్న తల్లిదండ్రులు మళ్లీ తమ బాబు కావాలని జిల్లా సంక్షేమసమితి ముందుకు వచ్చి ప్రాధేయపడ్డారు. వారిఅభ్యర్థనను పరిశీలించిన సీడబ్ల్యూసీ వారే తల్లిదండ్రులని నిర్ధారణకు వచ్చారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి, జిల్లాపరిషత్ కార్యాలయంలోని బాలరక్ష భవన్‌లో బాబును అప్పగించారు. తమ బిడ్డను క్షేమంగా తమకు అప్పగించినందుకు జిల్లాయంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

సెంట్రింగ్ కార్మికుడి ఆత్మహత్య

జ్యోతినగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధి మల్కాపూర్‌లో బుధవారం శ్రీరాముల రవి(44) అనేసెంట్రింగ్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లోఎవరూలేని సమయంలో సీలింగ్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేని కారణంగానే రవి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- బంగారు నగలు, వెండి స్వాధీనం ముగ్గురు అరెస్టు, ఒకరు పరారీ



దొంగల ముఠా అరెస్టును చూపుతున్న పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ

పెద్దపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో దొంగతనాలకు పాల్పడ్డ అంతర్రాష్ట్ర ముగ్గురు దొంగలను అరెస్టు చేశామని, ఒకరు పరారీలో ఉన్నారని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ వెల్లడించారు. వారి నుంచి బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి పట్టణం భూమ్‌నగర్‌లోని వెంకటేశ్వర రెసిడెన్సీలో నివాసం ఉంటున్న కొట్టె శ్రీవిద్య మే 25న పనుల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అదేనెల 27న వారి ఇంటితాళం పగులగొట్టి ఉండటంతో సమాచారం మేరకు వచ్చి చూడగా, ఇంట్లో దాచుకున్న 58గ్రాముల బంగారు ఆభరణాలు, 1260గ్రాములు వెండి, రూ.30వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు.

అదే అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటున్న గుండు అనూష ఇంటితాళం పగులగొట్టి 8గ్రాములు బంగారం, 300గ్రాములు వెండి ఆభరణాలు, 10 వేల నగదు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. ఈ చోరీ లకు పాల్పడ్డ హైదరాబాద్‌లోని మల్కాజిగిరి మేడ్చల్లోని హనుమాన్ నగర్‌కు చెందిన సద్దాం అలీ, బాలాజీ నగర్‌కు చెందిన అన్వార్ అలీ, మంచిర్యాల జాఫర్ నగర్ కి చెందిన మహమ్మద్ సలాంలను అరెస్ట్ చేశామని, సలీం అనేవ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

అరెస్ట్ అయిన నిందితుల నుంచి 23.28గ్రాముల డైమండ్ నక్లేస్, 14.80 గ్రాముల నల్ల పూసల దండ, 11.30గ్రాములు బంగారు ఉంగరాలు, చెవి కమ్మలు, స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే 600గ్రాములు వెండిపళ్లెం, 250గ్రాములు అష్టలక్ష్మి చెంబు, 35గ్రాములు గ్లాస్‌లు, 5గ్రాముల రెండు చెంచాలు, 60గ్రాముల మాణిక్యాలు, 50గ్రాముల పంచె పాల, 62 గ్రాముల గిన్నెలు,207 గ్రాముల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు లక్ష్మణరావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- నలుగురిపై కేసు నమోదు

తిమ్మాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అలుగునూర్ శివారులో బుధవారం మానకొండూర్ మండలం లింగాపూర్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పట్టుకున్న రెండు ఇసుకట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి యాజమానులు, డ్రైవర్లు అయిన ఉప్పుల సంపత్, వరికొప్పుల అంజనేయులు, కందుకూరి శ్రీనివాస్, మోదుంపల్లి హరీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

యువకుడి అదృశ్యం



అనిల్(ఫైల్)

కరీంనగర్ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మగ్గిబోయిన అనిల్ అనే యువకుడు జూన్ 25 నుంచి అదృశ్యమయ్యాడని కుటుంబసభ్యులు త్రీటౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. జూన్25న రాత్రి ఎనిమిది గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనిల్ తిరిగిరాలేదు. అతనికోసం గాలించిన కుటుంబసభ్యులు ఫలితం లేకపోవడంతో పోలీసు లకు ఫిర్యాదు చేశారు. అనిల్ సమాచారం తెలిసిన వారు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లోగాని, 7330684590, 9849926649 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కోరుట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల పట్టణంలోని అయోధ్యపట్నం సమీపంలో గుర్తుతెలియని వాహనంఢీకొని ఆదేకాలనీకి చెందిన కొరిమెల లక్ష్మణ్(57) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మణ్ పశువైద్య కళాశాల సమీపంలో మొక్కజొన్నకాల్చి అమ్ముతూ జీవిస్తుంటాడు. మంగళవారంరాత్రి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుకనుంచి ఢీకొట్టడంతో లక్ష్మణ్ సంఘటనస్థలంలో మృతిచెందాడు. గమనించినస్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. భార్య రాజవ్వ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



రాజ్‌కుమార్, గణేష్(ఫైల్)

కొడిమ్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ సమీపంలో బుధవారం ద్విచక్రవాహనం చెట్టును ఢీ కొనడంతో ఇద్దరు యువకులు జడ గణేష్(21), దయ్యాల రాజ్‌కుమార్(22)అక్కడికక్కడే మృతి చెందారు. మల్యాల మండలకేంద్రానికి చెందిన ఇద్దరు మిత్రులు గణేష్, రాజ్‌కుమార్ మొహర్రం వేడుకల్లో ఉపయోగించే పులిమాస్కుల కోసం నల్లగొండకు వెళ్తున్నామని ఇంట్లో చెప్పి ద్విచక్రవాహనంపై వచ్చారు. అనంతరం నల్లగొండనుంచి వేములవాడవైపు వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్నచెట్టును ఢీకొట్టింది. దీంతోఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు గణేష్ తల్లి జడలత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

నిత్యం ఆధ్యాత్మిక శోభ

- గంటకోసారి మైకుల్లో భగవద్గీత
- మద్దుట్లలో భక్తిభావం




మద్దుట్ల గ్రామంలోని హనుమాన్ ఆలయం

మల్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం మద్దుట్లలో ప్రతీ రోజు తెల్లవారుజామున భగవద్గీత శ్లోకాలతో గ్రామస్థులు నిద్రలేస్తారు. కోడి కూతకు ముందే భక్తి గీతాలు గ్రామస్థుల్లో ఆధ్యాత్మిక భావాన్ని నింపుతున్నాయి. రాత్రి కూడా భగవద్గీత విని నిద్రలోకి జారుకోవడం మద్దుట్ల గ్రామంలో దైనందిన కార్యక్రమంగా కొనసాగుతోంది. దీంతో గ్రామస్థులు భక్తిభావంతో తన్మయత్వం పొందుతున్నారు. మే నెలలో గ్రామస్థులు తలా కొంత సొమ్ము పోగు చేసి రూ.1.50లక్షలతో స్థానిక హనుమాన్ ఆలయంలో మైక్ సెట్ పరికరాలు అమర్చారు. గ్రామంలో మూడు ప్రధాన కూడళ్ల వద్ద మైకులు ఏర్పాటు చేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు గంటకోసారి ఊరంతా భక్తి గీతాలు మైమరిపిస్తున్నాయి.

● గంటకోసారి సమయం, భక్తిగీతాలు

మద్దుట్లలో ఏర్పాటు చేసిన మైక్ సెట్‌లో ప్రతీ రోజు ఉదయం ఐదు గంటలకు సమయం, వారం పేర్కొంటూ ఆ రోజు ప్రాశస్త్యం తెలిపే భక్తి గీతాలు వస్తుంటాయి. ఉదాహరణకు సోమవారం అయితే శివుడికి సంబంధించిన భక్తి గీతాలు వస్తుంటాయి. దీంతో గ్రామస్థులు భక్తిభావంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



భక్తి గీతాలతో మేల్కొంటున్నాం: లావణ్య, మద్దుట్ల గ్రామం



మైక్‌ల ద్వారా భక్తి గీతాలు రాగానే ఊరంతా మేల్కొంటుంది. నేను కూడా మైకులో భగవద్గీత శ్లోకాలు మొదలవగానే మేల్కొని పనులు ప్రారంభిస్తున్నాం. గంటకోసారి భక్తి గీతాలు రావడంతో గ్రామంలోని ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం నెలకొం టోంది. భక్తి గీతాలతో పాటు సమయం సులువుగా తెలుస్తోంది. గ్రామస్థులమంతా మైకుల ద్వారా భగవద్గీత గురించి పూర్తిగా తెలుసుకుంటున్నాం.



గ్రామంలో ఏర్పాటు చేసిన మైకులు

గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసులు తీగలగుట్టపల్లిలోని రైల్వేగేట్‌సమీపంలో బుధవారం గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రూరల్ ఎస్సై పి లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి తీగలగుట్టపల్లి లోని రైల్వేగేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక బైక్ పై కరీంనగర్ నుంచి వస్తూ పోలీస్ వారిని చూసి పారిపోబోయారు. పోలీసులు స్పందించి వారిని పట్టుకున్నారు. వారివద్ద మూడు కవర్లలో అరకిలో గంజాయి ఉంది. బుట్టిరాజారాం కాలనీకి చెందిన బండెల మణిదీక్షిత్, కిసాన్‌నగర్‌కుచెందిన జపతి సిద్దార్థతో పాటు మరో బాలుడు కలిసిగంజాయి తరలిస్తున్నారని తేలడంతో వారిని అరెస్టు చేశారు. నిందితుడు మణిదీక్షిత్ గతంలో ఆంధ్రపదేశ్ సీలేరు నుంచి గంజాయి రవాణా చేసి పోలీసులకు చిక్కి జైలు శిక్ష అనుభవించాడని సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.



పట్టు వస్త్రాల కొనుగోలులో జాగ్రత్త



- ఆషాఢంలో పట్టు చీరలకు భారీగా ఆఫర్లు
- మార్కెట్లోకి నకిలీ పట్టువస్త్రాలు రాక

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ఆషాఢం.. అనగానే ఆఫర్లు ఇచ్చే కాలం అని గుర్తుకొస్తుంది.. అందులోనూ వస్త్రాల విక్రయాలపైనే వ్యాపారులు ఎక్కువగా దృష్టి సారిస్తారు. చీరలపైన బంపర్ ఆఫర్లు అంటూ అదరగొట్టేస్తారు. మహిళల హుందాతనానికి ఎన్ని ఫ్యాషన్లు వచ్చినా చీరలకు ఉన్న ప్రత్యేకత దేనిలోనూ ఉండదు. మగువలు చీర కడితే.. అందానికే అందం వస్తుంది. అలాంటి అందాన్నిచ్చే చీరల్లో పట్టుచీరలకు మరో ప్రత్యేకత ఉంటుంది. ఆషాఢం మాసం తర్వాత వచ్చేది శ్రావణం... పండుగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల జోరు ఉంటుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని మహిళలు ఆషాఢంలో ఇచ్చే ఆఫర్లతో పట్టు చీరలను కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో ప్రత్యేకంగా కనిపించడానికి పలు డిజైన్ల చీరలతో పాటు పట్టు చీరలను కొనుగోలు చేస్తారు. ఇందుకు అనుగుణంగా మార్కెట్లో కూడా పట్టు చీరలు అమ్మకాల కోసం వ్యాపారులు పలు రకాల చీరలు తీసుకొచ్చారు. పట్టుచీరల తయారీకి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే ఖరీదు కూడా ఎక్కువగానే ఉంటాయి.

మార్కెట్లో అసలైన పట్టు వస్త్రాల ఖరీదు ఎక్కువగానే ఉంటుంది. రూ.3 వేల నుంచి రూ.లక్షకు పైగా ధరలు ఉన్నాయి. మార్కెట్లో అసలైన పట్టు వస్త్రాల ఖరీదు కనీసం రూ.5వేల పైనే మొదలవుతుంది. ధర్మవరం, హిందూపురం, పోచంపల్లి, ఉప్పాడ, మహారాష్ట్ర, పైతాని వీటితో పాటు ఇంకా రకరకాల చీరలు మార్కెట్లో ఉన్నాయి. మల్బరీలో రీల్ మల్బరీ, డుపీయాన్, స్పిన్, నాయి, మట్కా, త్రోస్టర్ తదితర రకాలతో పాటు టస్సర్‌లో రీల్డ్ టస్సర్, రీచా, కటియ, జరీ వంటివి కూడా పట్టులో వాడిన దారాలను రంగులు కలిపి వస్త్రాలను తయారుచేస్తారు.

జాగ్రత్తగా పరిశీలించాలి..

పట్టు వస్త్రాల తయారీలో కొంత మెరుపులు ఉన్నా వాటిని జాగ్రత్తగా పరిశీలించాలి. మల్బరీ సిల్క్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్లో అసలైన పట్టును గుర్తించాలంటే యానిమల్ ఫైబర్ జుట్టు ఊలు మాదిరిగా ఉంటుంది. దీని దారం పోగులను చివరి భాగంలో కత్తిరించి కాల్చినప్పుడు జుట్టు కాలిన వాసన వస్తుంది. పట్టు అయితే కాలకుండా వెంటనే ఆగిపోతుంది. అలాగే గుండ్రంగా పూసలా మారుతుంది. పట్టు వస్త్రాలకు నీళ్లను ఎక్కువగా పీల్చుకునే, వదిలించుకునే గుణాలు కలిగి ఉంటాయి. దీనివల్ల నీళ్లలో ఎక్కువ సమయం ఉంచితే రంగుపోతుంది. పట్టు వస్త్రాలను ఉతికి శుభ్రం చేసే సమయంలో గోరు వెచ్చని మంచినీటిని ఉపయోగించాలి. నీళ్లలో బేబీషాంపు లాంటివి ఉపయోగించవచ్చు. పట్టువస్త్రాలను ఎక్కువ కాలం ఒకేలాగ మడతలు ఉంచవద్దు. మార్పడం మంచిది.

ఘనంగా వారాహీ గుప్త నవరాత్రి ఉత్సవాలు



అమ్మ వారికి పూజలు చేస్తున్న మహిళలు

సుల్తానాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వారాహీ గుప్త నవరాత్రి ఉత్సవాలు సుల్తానాబాద్ లో ఘనంగా జరుగుతున్నాయి. ఆషాఢమాసం ఆరంభంతోనే వారాహీ అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలోని సాంబశివ దేవాలయంలో రోజు రాత్రి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. రోజుకు ఒక్క తీరుగా వివిధ నైవేద్యాలను అమ్మ వారికి సమర్పిస్తున్నారు. రోజు కుంకుమ అర్చనలు వారాహీ అష్టోత్తరాలు సామూహికంగా పారాయణం చేస్తున్నారు. బుధవారం రాత్రి ఏడవ రోజు పూజలలో భాగంగా అమ్మవారికి లఘు వారాహీ దేవి అవతారంగా భావిస్తూ పలు పూజలు చేశారు. అమ్మ వారికి కొబ్బరి తురుము, శర్కర, బెల్లపు అన్నం, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్ నైవేద్యంగా సమర్పించారు.

ఎస్సారెస్పీకి పెరుగుతున్న ఇన్‌ఫ్లో

ప్రాజెక్టులోకి 6,713 క్యూసెక్కుల నీరు రాక



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

జగిత్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి బుధవారం కొద్దికొద్దిగా వరద పెరుగుతోంది. డ్యామ్‌లోకి 6,713 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోం ది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 16.405 టీఎంసీల నీరు నిల్వఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 10.835 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతర అవసరాలకు కలిపి ప్రాజెక్టు నుంచి 635 క్యూసెక్కుల నీటి ని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 5.327 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 1.710 టీఎంసీల నీటిని వ్యయం చేశారు.

జాతీయ రైఫిల్ పోటీలకు సాగర్ ఎంపిక



కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జాతీ య స్థాయి రైఫిల్ పోటీలకు జిల్లాకు చెందిన సి. సాగర్ ఎంపికయ్యారు. గత నెల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 25 మీటర్ల రైఫిల్ షూటింగ్‌లో ప్రతిభ కనబరిచాడు. సాగర్ కరీంనగర్‌కు చెందిన సీనియర్ షూటర్ సర్దార్ అమన్‌జీత్‌సింగ్ ఆధ్వర్యంలో ఏడాది పాటు శిక్షణ తీసుకున్నాడు. ఈ సందర్భంగా సాగర్‌ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఒలింపిక్, షూటింగ్ సంఘాల సభ్యులు అభినందించారు.

మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను పట్టించుకోవడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం బోయినపల్లిలో జరిగిన రైతు భరోసా సంబరాల కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ కుమార్ ముంపు గ్రామాలకు చేసిందేమీ లేదన్నారు. నిర్వాసితుల పెండింగ్ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, ఒక్కో సమస్యను పరిష్కరిస్తామన్నారు. అంతేకాకుండా నిర్వాసిత యువతకు ఉపాధి చూపించేందుకు ముంపు గ్రామాల్లో కుటీర పరిశ్రమలు సైతం ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట ముంపు గ్రామాల ఐక్య వేదిక కన్వీనర్ కుస రవీందర్, నాగుల వంశీ తదితరులు ఉన్నారు.

ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు

పెద్దపల్లిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 7న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబీబీఎస్) పోస్టులను కాం ట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేస్తామని తెలిపారు. ఆసక్తి గల వైద్యులు బయోడేటాతోపాటు ఒరిజినల్, జిరాక్స్‌ప్రతితో హాజరు కావాలని, జన రల్ సర్జరీ గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదట ప్రాధాన్యం ఉంటుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు రూ. లక్ష, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు రూ. 53 వేల 3 వందల 51ల వేతనం ఉంటుందని, వివరాలకు కార్యాలయంలోసంప్రదించాలని పేర్కొన్నారు.

పీఈటీ పోస్టులకు రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం ఎంపిక

గణేశ్‌నగర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లాలోని కేజీబీవీల్లో పీఈటీ పోస్టుల భర్తీకి (కాంట్రాక్టు పద్ధతిన) 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులను రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 1:3 రేషియో ప్రకారం ఫోన్ కాల్ లేదా మెస్సేజ్ ద్వారా పిలవనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో శుక్రవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు.

సంగీత కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మంథని, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మంథని ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కర్ణాటక గాత్రం, కూచిపూడి, పేరణి నృత్యం, మృదంగం, వీణా, వయోలిన్ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి కల్గిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివిధ కోర్సుల్లో చేరటానికి 10 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులన్నారు. ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఉందన్నారు. వివరాలకు 08729-279927లో సంప్రదించాలన్నారు.

ఇంకుడు గుంతలతో నీటి సమస్యకు చెక్



- ఏర్పాటుకు ఆసక్తి చూపని ప్రజలు
- వృథాగా పోతున్న వర్షపు నీరు

జమ్మికుంట రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ప్రతి ఏడాది వేసవిలో నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో నీటిని కొనుగోలు చేసే పరిస్థితులు వస్తున్నాయి. వర్షకాలంలో నీటిని ఒడిసి పడితే భూగర్భ జలాలు పెంచుకునే అవకాశం ఉన్నా ప్రజలు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ప్రతీ ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి పోయేలా చేస్తే నీటి సమస్య ఉండదు. భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లు, బావులు నీటితో కలకలలాడుతాయి. ప్రజలు చుక్క నీరు భూమిలో ఇంకకుండా ఇళ్ల పరిసరాలను కాంక్రీట్‌తో మూసి వేస్తున్నారు. ఫలితంగా వర్షపు నీరు నిలవడం లేదు. వేసవిలో బోర్లు, బావులు ఎండిపోయి నీటికి కటకట ఏర్పడుతోంది.

అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటుతో భూగర్భ జల సంరక్షణ ఏ విధంగా సాధ్యమవుతుందో ప్రజలకు వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. గుంతలు ఏర్పాటు చేసుకోనే విధానిన్ని ప్రజలకు వివరించాలి. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటనే ఇంటి నిర్మాణానికి అనుమతి ఇస్తామని కచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలి. ప్రస్తుతం వర్షకాలం రావడంతో ఇప్పటికే ఉన్న ఇంకు డు గుంతలు శుభ్రం చేసి వాన నీరు ఇంకేలా చర్యలు తీసుకోవాలి.

నిబంధనలు బేఖాతరు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్తగా నిర్మించే ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు తప్పక ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కువ మంది ఇంటి యాజమానులు నిబంధనలు పాటించకుండా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. మరికొందరు లేని ఇంకుడు గుంతలను ఉన్నట్లుగా చూపి ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.

ఇంకుడు గుంత నిర్మాణం ఇలా...

ఇంకుడు గుంత 1.2 మీటర్ల పొడవు, 1.2 మీటర్ల వెడల్పు, 1.8 మీటర్ల లోతు ఉండాలి. అడుగు భాగంలో ఫీటున్నర మందం రాళ్లు, దానిపై ఫీటున్నర 40ఎంఎం కంకర, వాటిపైన 3 ఫీట్ల రింగ్ అమర్చాలి. దీనిపై మూత ఏర్పాటు చేసి ఐదు మీటర్ల పైపును బిగించాలి. ఇరుపక్కల 20 ఎంఎం కంకర నింపాలి. వర్షం కురిసినప్పుడు, ఇతర సమయాల్లో వృథాగా పోయే నీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించాలి.



ఫిజికల్ డైరెక్టర్ రవీందర్‌కు డాక్టరేట్



కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సీనియర్ ఖోఖో క్రీడాకారుడు ఫిజికల్ డైరెక్టర్ అనంతుల రవీందర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్మార్మెన్స్ ఆఫ్ ఎలైట్ ఖోఖో ప్లేయర్స్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదా నం చేసింది. ప్రొఫెసర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌ను ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదిర్శ మహేందర్ రావు, ఖోఖో సంఘం సభ్యులు అభినందించారు.

లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత



లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

భగత్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కమిషనర్‌కు కార్మికులు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జూలై 9న దేశ వ్యాప్త సమ్మెలో జిల్లాలోని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజ యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజే శం,కదిరె రమేష్, నర్సయ్య, రమేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థికి అస్వస్థత



అస్వస్థతకు గురైన విద్యార్థి నవనీత్

మెట్‌పల్లి రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి నవనీత్ బుధవారం అస్వస్థతకు గురయ్యాడు. విద్యార్థి కాలుకు దురద రావడంతో గమనించిన ప్రిన్సిపాల్ వెంటనే కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బుధవారం రాత్రి భోజనం చేసినంతరం కాలుకు దురుదగా ఉందని ఎనిమిదో తరగతి విద్యార్థి నవనీత్ ఉపాధ్యాయులకు తెలిపాడు. వారు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించి కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. రిపోర్టుల్లో ఎలాంటి సమస్య లేదని వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా వైద్యుల పర్యవేక్షణ కోసం ఆసుపత్రిలో ఉంచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు





ఆర్నకొండ నుంచి రాగంపేట, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి వెళ్లే రోడ్డు

చొప్పదండి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామీణ రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. కొన్నేళ్లుగా రోడ్లకు ఎలాంటి మరమతులు చేపట్టలేదు. రుక్మాపూర్ నుంచి కరీంనగర్ మండలం ఫకీరుపేట రోడ్డు బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్నకొండ నుంచి మల్యాల వరకు రోడ్డు మరమ్మతుల కోసం రెండేళ్ల క్రితమే నిధులు మంజూరయ్యాయి. రోడ్డును మూడు బిట్లుగా విభజించి కాంట్రాక్టర్‌కు పనులు అప్పజెప్పారు.

ఆర్నకొండ నుంచి గోపాలరావుపేట, బూరుగుపల్లి వరకు అక్కడి నుంచి మల్యాల వరకు రోడ్డును మూడు బిట్లుగా విభజించారు. పనులు మొదలయ్యే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. తిరిగి ఇప్పటి వరకు కనీసం మరమతులు చేపట్టకపోవడం గమనార్హం. వానలకు రోడ్డు బాగా దెబ్బ తినగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్నకొండ నుంచి రాగంపేట, రేవెల్లి, గోపాల్‌రావుపేట వరకు రోడ్డుకు మరమతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి రోడ్డు నిర్మించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమతులు చేపట్టలేదు. చాకుంట నుంచి వెదురుగట్ట రోడ్డు దెబ్బతిని గుంతలమయంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చగడ్డితో పాల దిగుబడి



పాడి పశువులకు పచ్చి మేత మేలు

గంగాధర, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పచ్చ గడ్డి పాడి పశువులకు ఎంతో మేలు చేస్తుంది. పాడి పశువులున్న రైతులు పశుపోషణపై ప్రత్యేక పద్ధతులు పాటిస్తే పాల దిగుబడి పెంచుకోవచ్చని పశు సంవర్ధక శాఖ అధికారులు సూచిస్తున్నారు. గంగా ధర మండలంలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపై రైతులు దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా 33 గ్రామ పంచాయతీల్లో పాల కోసం గేదెలను పెంచుకుంటున్నారు. మండల వ్యాప్తంగా సుమారుగా ఏడు వేల లీటర్ల పాల ఉత్పత్తి సాధిస్తున్నారు. మండల వ్యాప్తంగా సాగునీటి వసతి పెరగడంతో రైతులు ఎక్కువగా పొలం సాగు చేస్తున్నారు. దీంతో పశువులకు పచ్చి గడ్డి మేతకు కొంత ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.

పశువులున్న రైతులు 10 గుంటల్లో ప్రత్యేకంగా గడ్డిని పెంచుతున్నారు. పచ్చి మేతలో పోషక విలువలు, విటమిన్లు ఎక్కువగా ఉండటం వల్ల పశువులు ఎదకు రావడానికి, ఇటు పాల ఉత్పత్తి పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. పచ్చి మేతలో గడ్డిజాతీ, కాయజాతిలో చిరు ధాన్యాల రకాలున్నాయి. వీటిలో మేలు రకాలు పలు మార్లు కోతకు వచ్చే వాటిని ఎంచుకుని విత్తు కోవాల ని పశు సంవర్ధకశాఖ అధికారులు సూచిస్తున్నారు.

పశువులకు ఉపయోగకరం..

సందీప్‌రెడ్డి, పశువైద్యాధికారి గంగాధర



రైతులు పశువుల ఆరోగ్యం, పాల దిగుబడి కోసం తప్పని సరిగా గడ్డి జాతి మొక్కలను పెంచుకోవాలి. రైతులు తమకున్న పదోవంతు భూమిలో పశుగ్రాసం సాగు చేసుకుంటే పశువులకు ఎంతో ఉపయోగం. పచ్చగడ్డిని తినడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పాలదిగుబడి పెరిగి లాభాలు పొందవచ్చు.

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గడ్డి విత్తనాలు

నేషనల్ లైవ్ స్టాక్ పథకంలో భాగంగా హైబ్రీడ్ సొర్గం మల్టీకట్ (సీఎస్‌హెచ్24ఎంఎఫ్) రకాన్ని కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తోంది. ఎకరాకు 20 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. వానా కాలం ముందు విత్తుకోవాల్సి ఉంటుంది.

విత్తనం ఇరవై రోజులకు మొలకెత్తుతుంది. ఐదు వందల క్వింటాళ్ల వరకు పచ్చగడ్డి ఉత్పత్తి వస్తుంది. ఒక్కసారి విత్తు కుంటే మూడు సార్లు కోతకు వస్తుంది. మొదటిసారి 60 రోజులకు, అనంతరం 40 రోజులకు ఒకసారి కోతకు వస్తుంది. గడ్డి ఆవులు, మేకలు, గొర్రెలు, గేదె లు తినడానికి చాలా మంచిది. ఇది అధిక ప్రొటీన్ కలిగిన పచ్చగడ్డి. విత్తనానికి ఖర్చు తక్కువ. అధిక పచ్చ గడ్డి ఉత్పత్తి కావడంతో దీనితో పశువులకు ఆరోగ్యంతో పాటు అధిక పాల దిగుబడి వస్తుంది.

త్రిశక్తి ఆలయ వార్షికోత్సవం
- భక్తుల ప్రత్యేక పూజలు

మెట్‌పల్లిటౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో బుధవారం చతుర్థి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు విధుమౌళిశర్మ ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకలు నిర్వహించారు. పుణ్యవచనం, కళస్త అభిషేకం, పూర్ణాహుతి, కుంబాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు బేతు బాష్కర్, శ్రీనివాస్, చిన్నయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నుంచి
హైదరాబాద్‌కు బస్సు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు బస్సును ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో ఆర్టీసీ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు బస్సు నడపాలని ఆర్టీసీ ఆర్‌ఎంను కోరానని తెలిపారు.

స్పందించిన ఆర్‌ఎం గురువారం నుంచి బస్సును నడుపుతున్నట్టు వివరించారు. ప్రతీ రోజు బస్సు రాత్రి 9.30 గంటలకు మండల కేంద్రం నుంచి బయలుదేరుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ సూచించారు.

కాలువల నిర్మాణాలపై చిగురిస్తున్న ఆశలు

●రైతులకు పరిహారం చెల్లింపునకు విప్ చర్యలు ● సూరమ్మ చెరువు కుడి, ఎడమ కాలువలు పూర్తయితే 54 వేల ఎకరాలు సాగులోకి

కథలాపూర్, జూలై2 (ఆంధ్రజ్యోతి): మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల వరప్రదాయినిగా ఉన్న సూరమ్మ చెరువు పనులు దాదాపు పూర్తి కావస్తుండగా కుడి, ఎడమ కాలువల నిర్మాణాలపై విప్ ఆది శ్రీనివాస్ ప్రకటనతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మూడు మండలాల్లో కుడి, ఎడమ కాలువల నిర్మాణంతో 54వేల ఎకరాల బీడు భూములు సాగులోకి రానున్నాయి. ఇప్పటికే సుమారు రూ.6కోట్లతో మత్తడి, తూములు, కట్ట ఎత్తు పెంచడం వంటి పనులు వేగంగా సాగుతున్నాయి. రెండు నెలల క్రితం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. పనులు యుద్ధప్రాతిపదిక చేపట్టాలని ఆదేశించడంతో కాంట్రాక్టర్ వేగంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.


కొనసాగుతున్న మత్తడి నిర్మాణ పనులు

●రైతులతో సమావేశం

సూరమ్మ చెరువుకు ఇరువైపులా కుడి, ఎడమ కాలువల నిర్మాణం కోసం ఆరేళ్ల క్రితం అప్పటి బీఆర్‌ఎస్ సర్కారు రూ.304 కోట్లు కేటాయించింది. పనులు చేపట్టడానికి ఇప్పపల్లి శివారులో ఇసుకను కాంట్రాక్టర్ క్యాంపులో డంపు చేసుకున్నాడు. అయితే మూడు మండలాల్లో కుడి, ఎడమ కాలువల కోసం దాదాపు 500 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరిహారం డబ్బులు ఇవ్వకపోవడం వల్ల కాంట్రాక్టర్ పనులు ముందుకు సాగించని పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు నష్టపరిహారం కోసం రూ.10 కోట్లు విడుదల చేసింది. నష్టపరిహారం చెల్లింపు కోసం భూములు కోల్పోతున్న రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో పరిహారం పెంచాలని డిమాండ్ చేయడంతో అధికారులు వెనుదిరిగారు. విప్ ఆది శ్రీనివాస్ వచ్చే నెలలో పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించి పనులు ప్రారంభిస్తామని ప్రకటించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

భూగర్భజలాలు పెరుగుతాయి
-రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



సూరమ్మ పనులను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించడంతో ప్రస్తుత ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్ గతంలో నిరసనలు చేపట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేసే దశలో ఉన్నాయి. కుడి, ఎడమ కాలువల నిర్మాణాలు పూర్తయితే భూగర్భ జలాలు పెరగడానికి అవకాశం ఉంది. ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనులు పూర్తి కానున్నాయి.

వరుణుడు కరుణించేనా..?

(5వ పేజీ తరువాయి)

14వ తేదీన 1 మి.మీ., 15వ తేదీన 0.5 మి.మీ., 17వ తేదీన 2.7 మి.మీ., 20వ తేదీన 2.1 మి.మీ., 21వ తేదీన 0.9 మి.మీ., 22వ తేదీన 0.4 మి.మీ., 23వ తేదీన 2.4 మి.మీ., 25వ తేదీన 8.2 మి.మీ., 26వ తేదీన 22.4 మి.మీ., 27వ తేదీన 5.8 మి.మీ., 30వ తేదీన 6.2 మి.మీ.ల వర్షం కురిసినట్లు రికార్డులో నమోదైంది. అదేవిదంగా జిల్లాలో మే మాసంలో 20.4 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 180.2 మి.మీ.ల వర్షం కురిసింది.

వానల కోసం ఎదురుచూపులు
-శ్రీనివాస్‌గౌడ్, రైతు, యామాపూర్ గ్రామం



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మేలో ముందస్తుగా వర్షాలు కురవడంతో మురిసి పోయాం. జూన్ మాసంలో కురవాల్సిన వర్షాలు ముఖం చాటేశాయి. దీంతో రైతులు నిరుత్సాహంగా ఉన్నారు. వరుణుడిపైనే ఆశలు పెట్టుకున్నాం. సకాలంలో వర్షాలు కురిస్తేనే పంటలు బాగా పండుతాయి.

ముందస్తుగా మురిపించాయి
-శ్రీనివాస్, రైతు, బట్టపల్లి గ్రామం, సారంగపూర్ మండలం



వర్షాలు మే నెలలో ముందస్తుగా మురిపించాయి. కానీ కురవాల్సిన రోజుల్లో వర్షాలు కురవడం లేదు. దీంతో రైతులు సాగు చేయాలంటే వెనుకంజ వేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి పంటలు పండుతాయి.

అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

మెట్‌పల్లిటౌన్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మనక్షత్రమైనటువంటి ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 ప్రదక్షిణలు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోతర పుజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యాల నరేష్, నరేంధర్,గంగ శ్రీనివాస్, మెత్కురి సత్యనారాయణ గౌడ్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

కార్యవర్గం ఎన్నిక

రాయికల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాజీపేట గ్రామ శ్రీ శివాజీ గోనె కాపు రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా అంబల్ల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా అయిలేని రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇద్దం గంగారెడ్డ, కోశాధికారిగా అయిలేని భరత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇద్దం సుదీర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇద్దం సుదీర్ రెడ్డి, అంబల్ల భూమారెడ్డి, సూర విజయ్ రెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి, అంబల్ల వంశీ కృష్ణారెడ్డి, అంబల్ల శివ కుమార్ రెడ్డి, అంబల్ల రాజు రెడ్డి, బేతి రాజు రెడ్డి, అయిలేని నారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

'మానస ఎక్స్‌లెన్స్'లో ఫ్రెషర్స్‌డే
-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 02(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని స్థానిక మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఎఫ్-2 ఫ్రెషర్స్ ఫ్యూజన్ పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత విద్యార్థులు, పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన పలు నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజితరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మానస కుటుంబంలో ముఖ్యమైన భాగం అని అన్నారు. బుధవారం నూతన విద్యార్థులకు పాత విద్యార్థులు ఇచ్చిన ఆత్మీయ స్వాగతం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెంచటమే కాకుండా, స్నేహబంధాలను బలోపేతం చేస్తాయన్నారు. విద్యార్థులు లక్ష్య సాధనకు కష్టపడి చదవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులతో పాటు పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావులు వేడుకల్లో పాల్గొని పిల్లల ప్రతిభను ప్రశంసించారు.

'అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు'

మెట్‌పల్లిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డు టీచర్స్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నాడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమామే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ షాకీర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

ధర్మపురి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని తీగలధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులు బుధవారం ముగ్గు పోసి భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని కోరారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నిర్ణయించిన కొలతల ప్రకారమే ఇళ్లు నిర్మించు కోవాలని అన్నారు. లబ్ధిదారులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్య క్షులు సంగనభట్ల దినేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్యాలక్ష్మణ్, వైస్‌చైర్మన్ సంగ నర్సింహులు, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గందం గంగయ్య, అయిల్నేని విద్యాసాగర్‌రావు, గంధం రాజయ్య, బొల్లారపు పోషన్న, చీపిరిశెట్టి రాజేష్, దాసరి పురుషోత్తం, రాపర్తి సాయికుమార్, కమలాకర్‌రావు, రఘుపతిరెడ్డి, రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ అనారోగ్యంతో మృతి

● విప్ పరామర్శ

కథలాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిరికొండ మాజీ ఎంపీటీసీ ఏనుగు గంగారెడ్డి (53) బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. 2001 నుండి 2006 దాకా మండల పరిషత్ సభ్యుడిగా కొనసాగిన గంగారెడ్డి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. గత మూడు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించగా బుధవారం మృతి చెందాడు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఉన్న గంగారెడ్డి మరణ వార్త తెలిసుకున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు, రేహాన్ తదితరులు ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

కొడిమ్యాల, 2 ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం మండలంలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు, జిల్లా బీజేపీ నాయకుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వారు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్‌రావును ఆసుపత్రిలో కలిసి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు న్యాయవాది బేతి మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మోక్షమెప్పుడో?
-ఇబ్బందులు పడుతున్న సిబ్బంది


హైస్కూల్ గదిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

కొడిమ్యాల, జూలై2(ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల మండలం పూడూర్‌లో అంగన్‌వాడీ-3 భవన నిర్మాణానికి మోక్షమెప్పుడో అని స్థానికులు, సిబ్బంది ఎదురుచూస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో గత నవంబరు 26న 3వ అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. ఏడు నెలలైనా భవన నిర్మాణం చేపట్టక పోవటంతో గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈజీఎస్ నిధులు 12లక్షల రూపాయలతో అంగన్‌వాడీ భవనం నిర్మించడానికి సంబంధిత అధికారులు అంచనా వేశారు. పూడూర్‌లోని 3వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల నిర్వహించగా శిథిలావస్థకు చేరటంతో సంబంధిత అధికారులు పూడూర్‌లోని ఉన్నత పాఠశాల గదిలోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని తరలించారు. పూడూర్‌లోని 3వ అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం నిర్మించాలని చిన్నారుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

విద్యుత్ మోటర్ స్టార్టర్‌లో పాము

మల్లాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మండంలోని పాతధాంరాజుపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ మోటర్ స్టార్టర్‌లో పాము చొరబడింది. బుధవారం గ్రామానికి చెందిన నేదూరి నారాయణ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలోని మోటర్‌కు చెందిన స్టార్టర్‌లో పాము కనిపించింది. దీంతో అక్కడ ఉన్న స్థానికుల తెలిపి వారి సహాయంతో స్టార్టర్‌కు చుట్టుకున్న పాము తొలగించారు. రైతులు పొలం పనులు వెళ్లిన వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలుపుతున్నారు.

క్రీడా ప్రాంగణమా.. డంపింగ్‌యార్డా?



క్రీడా ప్రాంగణంలో చెత్త పడేస్తున్న జీపీ ట్రాక్టర్

మల్యాల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మల్యాల మండలంలోని మద్దుట్లలో గల క్రీడా ప్రాంగణం చెత్తతో నిండుతోంది. గ్రామంలో సేకరించిన చెత్తను ఇక్కడే పడేయడంతో డంపింగ్ యార్డుగా మారుతోంది. దీంతో గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) :ఆన్‌లైన్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలని సారంగాపూర్ ఎస్సై పి గీత సూచించారు. మండల పరిధిలోని పోతారంలో బుధవారం సాయంత్రం మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతల నిర్మూలన, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వ్యసనం తదితర అంశాలపై పోలీస్ కళాకారులు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఎస్సై పి గీత హాజరై మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను నిర్మూలించి శాస్త్రీయదృక్పథంతో కూడిన అవగాహన కల్పించేం దుకు యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. యువత భవిష్యత్ నిర్మాణంకోసం మంచి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాజాతా బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఇబ్రహీంపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్బ, వర్షకొండ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫ్రైండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. పాఠశాలలోని 55 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సామగ్రిని అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆశోక్ గౌడ్, దశ గౌడ్, రవితేజ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ఇబ్రహీంపట్నం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోదూరు గ్రామానికి చెందిన అల్లెపు వైకుంఠం అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బుధవారం ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ అనిల్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అనిల్ మాట్లాడుతూ సీఐఈఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

రాయికల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు శాస్త్రీయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని భూ భౌతిక శాస్త్రవేత్త ముక్కెర లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. భారతదేశం నుంచి అంటార్కిటాకు పరిశోధన కోసం వెళ్లిన శాస్త్రవేత్తల బృందంలో సభ్యుడిగా ఉన్న లక్ష్మీనారాయణను ప్రధానోపాధ్యా యులు సదాశివ్, సైన్స్ ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం, ముక్కెర శేఖర్, ఉపాధ్యాయులు స్వామి, రమేష్, హన్మంతరావు, జియావుద్దీన్, శ్రీలత, స్వర్ణలత, నీరజ, ముజాహిద్ తదితరులు సన్మానించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

ధర్మపురి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని దుబ్బలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పేద గిరిజన విద్యార్థులకు లయన్స్ క్లబ్ పక్షాన నోట్ బుక్స్, పెన్నులు బుధవారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320 జీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పేద గిరిజన విద్యార్థులకు రూ 6 వేల విలువ గల నోట్ బుక్స్, పెన్నులు, ఇతరత్రా సామాగ్రీ పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి, పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం కొలిచాల శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం కాశెట్టి శారద, లయన్స్ క్లబ్ ధర్మపురి పట్టణ అధ్యక్షులు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్దారావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్‌పర్సన్ పిన్న శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ మెంబర్స్ జక్కు రవీందర్, భీమనాతి అశోక్, క్లబ్ ఎల్‌సీఎఫ్ రాపర్తి నర్సయ్య, ఎడ్యుకేషనల్ కో ఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, సభ్యులు కట్ట శ్రీహరి, అక్కెనపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

వైద్యులు దైవంతో సమానం

మెట్‌పల్లిటౌన్: వైద్యుల దైవంతో సమానమని మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు అన్నారు. అంతర్జాతీయ వైద్య దినోత్స వంను పురష్కరించుకొని వైద్యులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు ప్రతి ఒక్కరు ఎందరికో పునఃజన్మను ఇచ్చే గొప్ప వ్యక్తులని కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ సురకంటి జైపాల్‌రెడ్డి, ట్రెజరీ వేములవాడ చంద్రశేఖర్, పోలీస్ శ్రీనివాస్, గడ్డం శంకర్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, రాకేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

ఇబ్రహీంపట్నం, జూలై2 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి మధు అన్నారు. బుధవారం మండలంలోని డబ్బ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచిన ప్రధానోపాధ్యాయుడు తనుగుల రమేష్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బ ప్రధానోపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకోని ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. డబ్బ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండగా ప్రధానోపాధ్యాయుడు ఇంటింటికి ప్రచారం చేసి ఒక రోజులోనే 38మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రాయికల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని కేశవనగర్‌లో బుధవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో మునుగోటి సత్యనారాయణ శర్మ, భరత్ శర్మ, సాయి సుధీర్ శర్మలు అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత గంట్యాల ప్రసాద్-వరలక్ష్మి, గంట్యాల ప్రవీణ్-లక్ష్మిశ్రీ, కేశవనగర్‌వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

మల్లాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పార్టీ రాష్ట్ర నాయకుడు కృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని గుండంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. మొగిలిపేట, రాఘవపేట గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా ప్రారంభించాలని, త్వరగా పూర్తి చేసుకోని ప్రభుత్వం అందజేస్తున్న నగదును స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలి

ధర్మపురి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది నవంబరు నెలలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ అందించాలని కోరుతూ ధర్మపురి ఎంపీడీవో రవీందర్‌కు టీపీయూఎస్ మండల అధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కనపర్తి సంతోష్ బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విధులను, తమ ఆదేశానుసారం మండలంలోని ఉపాధ్యాయులు నవంబరు 4 నుంచి 29 వరకు పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు నిర్వర్తించిన డ్యూటీ అటెండెన్స్ సర్టిఫికెట్స్ వెంటనే అందించాలని కోరారు.

మాజీ ఉప సర్పంచ్ మృతి

కొడిమ్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్ది బీరయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీరయ్య ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూమారులు ఉన్నారు.